

జూనియర్లకు పెద్దపీట.. సీనియర్లు రోడ్డుబాట..

- 990 రోజులు @ అటవీ కార్మికుల దీక్షలు
- టిటిడిలో వివక్షను పెంచి పోషిస్తున్న సిఎం, చైర్మన్

ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు (ఫైల్‌చిత్రం)

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

టిటిడి అటవీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహారదీక్ష ఈనెల 27 నాటికి వెయ్యి రోజులకు చేరుకోనుంది. 'ధర్మాన్ని రక్షించండి.. ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుంది' అని నిత్యం ప్రచారం చేసే టిటిడిలో అధర్మం ఇష్టారాజ్యంగా రాజ్యమేలుతోంది.. తమకు నచ్చిన వారిని అందలమెక్కిస్తూ...ప్రశ్నించేవారిని పక్కనపెడుతూ టిటిడి ఉన్నతాధికారులు వివక్ష చూపుతున్నారు. ఈ నేపథ్యంలోనే జూనియర్లకు పెద్దపీట వేసి, సీనియర్లను రోడ్డుపాలు చేశారు. వెయ్యి రోజులకు నిరసన కార్యక్రమం చేరుకోనున్న నేపథ్యంలో సిఐటియు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. సిఎం, టిటిడి చైర్మన్లు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మరోమారు భారీ నిరసనలతో నిలదీయనున్నారు.

టిటిడి అటవీ విభాగంలో గత 30 ఏళ్లుగా 362 మంది పనిచేస్తున్నారు. అయితే వీరిలో జూనియర్లను పర్మినెంట్‌చేసి, సీనియర్లను వీధుల పాలు చేశారు. ముగ్గురు ఐఎఎస్ అధికారులు, ఒక ఐపిఎస్, అత్యున్నత వ్యక్తులతో నిండిన పాలకమండలి వెరసి అటవీ కార్మికుల గొంతు కోసింది. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుని హోదాలో అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్లు కావస్తున్నా, 990 రోజులుగా కార్మికులు రిలే దీక్షలు చేస్తూనే ఉన్నా వారి డిమాండ్లు పట్టించుకున్న పాపాన పోలేదు. టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి సైతం ఈవోగా బాధ్యతలు తీసుకున్న కొద్ది రోజులకే తిరుపతి పద్మావతి గెస్ట్‌హౌస్‌లో శాశ్వత ఉద్యోగులకు ఇళ్లస్థలాలు, అటవీ కార్మికుల క్రమబద్ధీకరణ చేయడమే తన పని అని అందరి సమక్షంలో చెప్పారు. అయితే 200 మంది కార్మికులను పర్మినెంట్ చేయకపోయినా ధర్మారెడ్డి ఇప్పటికీ వారి గోడు విన్న పాపాన పోలేదు. టిటిడి అటవీ విభాగంలోని 362 మంది కార్మికులకు టైంస్కేలు ఇస్తామని టిటిడి బోర్డు తీర్మానించింది. వీరిలో 162 మందిని పర్మినెంట్ చేశారు. మిగిలిన 200 మంది కార్మికులను టైంస్కేలు నుంచి కార్పొరేషన్‌లోకి రివర్షన్ చేస్తూ నిర్ణయం ఎందుకు తీసుకున్నారో అర్థం కావడం లేదు. ఒకేచోట ఒకే పనిచేస్తున్న కార్మికుల పట్ల వివక్ష చూపడంపై సిఐటియు నిత్యం ప్రశ్నిస్తూనే ఉన్నా సమాధానం చెప్పే నాథుడే లేకపోవడం గమనార్హం. కేవలం సిఐటియు సంఘంలో ఉన్నారన్న కారణంగానే 200 మందిని రోడ్డుపాలు చేశారని గతంలోనే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్, కందారపుమురళి సైతం నిలదీశారు. ఇప్పటికైనా సిఎం జగన్మోహన్‌రెడ్డి, ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డిలు టిటిడి అటవీ కార్మికుల నిరసన రాష్ట్రవ్యాప్తం కాకముందే నిర్లక్ష్యం వీడి 200 మంది కార్మికులను పర్మినెంట్ చేయాల్సి ఉంది. లేదంటే రోడ్డుపైన నిరసన గళం, కోర్టులో న్యాయ పోరాటం చేస్తామని అటవీ కార్మికుల యూనియన్ నేతలు ఉద్ఘాటిస్తున్నారు.

ఆశాలపై పనిభారం తగ్గించండి

డిఎంహెచ్ఓ కార్యాలయాల వద్ద నిరసనలు / జాబ్‌చార్ట్ ప్రకారమే చేయండి : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లాలోని ఆశా వర్కర్లు తిరుపతి జిల్లా డీఎంహెచ్ఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు శ్రామిక మహిళ కన్వీనర్ ఆర్. లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కందారపు మురళి ప్రసంగిస్తూ రాష్ట్రంలో అంగన్వాడీలు సామాజిక ఆరోగ్య భద్రతను కాపాడుతున్నారని, వారి కారణంగా గ్రామాలలో ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన ఏర్పడిందని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు రోజురోజుకు తీవ్రతరమవుతున్నాయని, పని భారం విపరీతంగా పెరుగిందని, ప్రభుత్వం అనవసర పనులు అదనంగా మోపడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని, తక్షణం పని భారాన్ని తగ్గించాలని కోరారు. .వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు చేపట్టిన ధర్నాలు జయప్రదం అయ్యాయని మురళి అన్నారు. శ్రామిక జిల్లా కన్వీనర్ ఆర్. లక్ష్మీ ప్రసంగిస్తూ ఆశా వర్కర్లను కనీసం మనుషులుగా చూడాలని, వారి పట్ల అమానవీయంగా ప్రవర్తించడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనవసరమైన పనులు అప్పజెప్తున్నారని, పనీపాటా లేకుండా సచివాలయంలో అనవసరంగా కూర్చో పెడుతున్నారని ఆరోపించారు. జిల్లా అధ్యక్షురాలు ఎం. లక్ష్మి మాట్లాడుతూ జాబ్ చార్ట్ ప్రకారం తాము ఏ పనులు చేయాలో నిర్ణయిస్తే ఆ పనులే చేస్తామని ప్రకటించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, యాప్‌ల భారం మోపారని విమర్శించారు. తక్షణం తమ సమస్యలు పరిష్కరించకుంటే ఛలో అమరావతి చేపడతామని ప్రకటించారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ శ్రీహరి వినతి పత్రం స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా తోడ్పడతామని, అనవసర పనులు చేయాల్సిన అవసరం లేదని జాబ్ చార్ట్ ప్రకారమే పనులు చేయాలని సూచించారు. ఇతర పనులు చెప్పిన వారి గురించి తమకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కొద్ది రోజుల్లో ఆశా వర్కర్ల సమస్యలపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తామని, యూనియన్ పేర్కొన్న డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ఆశా వర్కర్లు, సిఐటియు నేతలు వందవాసి నాగరాజు, చెంగయ్య, ముకుంద తదితరులు పాల్గొన్నారు.

27న రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపు : సిఐటియు

ప్రజాశక్తి - తిరుపతి సిటి ఉద్యోగ భద్రత కల్పించాలని టిటిడి అటవీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు ఈనెల 27 నాటికి వెయ్యి రోజులకు చేరుకోనున్న నేపథ్యంలో సంఘీభావంగా రాష్ట్రవ్యాప్త నిరసనలకు సిఐటియు పిలుపునిచ్చింది. టిటిడి అటవీ కార్మికులు చేపట్టిన రిలే దీక్ష వెయ్యి రోజులకు చేరుకోనున్న సందర్భంగా గురువారం సిఐటియుకు అనుబంధంగా ఉన్న అన్ని కార్మిక సంఘాలు నిరసన తెలపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి పిలుపునిచ్చారు. ఈనెల 20 నుంచి ప్రతిరోజూ పత్రికా ప్రకటనలు, సంఘీభావ ప్రకటనలు, రౌండ్‌టేబుల్ సమావేశాలు, కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాలను అన్ని మండలాల్లో చేపట్టాలన్నారు. కార్మికుల కుటుంబాలకు స్వాంతన చేకూరడానికి, వారి ఉద్యమానికి నమ్మకం కలిగించడానికి యూనియన్ల వారీగా కార్మికుల నుంచి వీలైన మేరకు ఎవరికి తోచిన విధంగా వారు విరాళాలు ఇచ్చి సంఘీభావం ప్రకటించాలని కోరారు. తిరుపతి నగరంలోని హరేరామ హరేకృష్ణ రోడ్డులోని ఫారెస్టు కార్మికుల రిలే నిరాహారదీక్షా శిబిరం వద్ద భారీ నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగారావు పాల్గొంటారని తెలిపారు.

'108 అంబులెన్స్'కు నీడ కరువు

ప్రజాశక్తి - చంద్రగిరి

ప్రాణాలు కాపాడే 108 అంబులెన్స్‌లో చంద్రగిరిలో నీడ కరువయ్యింది. గత 15 సంవత్సరాలుగా పోలీసు స్టేషన్ ఆవరణలోనే ఈ అంబులెన్స్ ఉంటూ ప్రజలకు సేవలందిస్తోంది. అయితే సెంట్రల్ టీం స్టేషన్ తనిఖీ కారణంగా కొద్దిరోజుల పాటు స్టేషన్ ఆవరణలోకి రాకూడదని పోలీసు అధికారులు చెప్పడంతో 108 అంబులెన్స్ ఎక్కడ పెట్టాలో సిబ్బందికి దిక్కుతోచని పరిస్థితి. పై అధికారుల సూచన మేరకే అంబులెన్స్ వాహనాన్ని పోలీసు స్టేషన్ ఆవరణలోకి అనుమతి నిరాకరించినట్లు తెలుస్తోంది. సువిశాలమైన ఆవరణ ఉన్నప్పటికీ నిర్మొహమాటంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 'నీడ'

కేటాయించకపోవడం గమనార్హం. ప్రభుత్వ ఆస్పత్రిలోనూ వైద్యాధికారి అనుమతి నిరాకరించారు. 24/7 సేవలు అందిస్తున్న సిబ్బంది టాబ్ చార్జింగ్, వైద్య సామాగ్రి ఉంచుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్య ఉన్నతాధికారులు స్పందించి 108 అంబులెన్స్‌కు 'నీడ' సౌకర్యం కల్పించాలని సిబ్బంది కోరుతున్నారు.

డ్వాక్రా మహిళల మెరుపు ధర్నా

ప్రజాశక్తి - వరదయ్యపాళెం

కొన్ని నెలల క్రితం కొంతమంది సంఘమిత్రలు ఎపిఎం సహకారంతో దొంగ లోన్లు పెట్టి లక్షలాది రూపాయల అవకతవకలకు పాల్పడిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో డ్వాక్రా లోన్లు పూర్తిగా చెల్లించినా తిరిగి రుణాలు ఇవ్వకుండా వేధిస్తున్నారని వెలుగు కార్యాలయం ముందు సిఎల్ఎన్ పల్లికి చెందిన డ్వాక్రా మహిళలు మెరుపు ధర్నా నిర్వహించారు. కొంతమంది పేరుమీద వేరేవేరే బ్యాంకుల్లో వేరేవేరే గ్రూపుల్లో లోన్లు ఉన్నాయని, వెలుగు కార్యాలయ అధికారులు ఎన్ఒసి ఇస్తే తప్ప కొత్త లోన్లు ఇవ్వలేమని బ్యాంకు అధికారులు తేల్చి చెప్పారు. దీంతో టిడిపి, సిపిఐ ఆధ్వర్యంలో గత కొంతకాలంగా డ్వాక్రా సభ్యులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. రెండు రోజులుగా వంటావార్పుతో నిరసన తెలియజేశారు. తమకు లోన్లు ఇచ్చేంత వరకూ ఇక్కడనుంచి కదిలేదని లేదని భీష్మించుకుని కూర్చున్నారు. సిపిఐ సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్ మాట్లాడుతూ పేదల మహిళల కడుపు కొట్టి

కొంతమంది సంఘమిత్రలు ఎపిఎం సహకారంతో దొంగ లోన్లు పెట్టుకుని లక్షల రూపాయలు చేతివాటం చూపించారని, తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్‌గా లోన్లు తీసుకుని పూర్తిగా కట్టిన గ్రూపులకు తక్షణమే రుణాలు ఇవ్వాలని కోరారు. వెలుగు సిసి యశోద స్పందిస్తూ రెగ్యులర్‌గా కడుతున్న గ్రూపులకు యధావిధిగా లోన్లు ఇప్పించే ఏర్పాట్లు చేస్తామని అధికారులు చెప్పడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి తరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

పురిటిబిడ్డలకు 'గిఫ్ట్‌బాక్సులు' : సిఐటియు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్

సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం పుట్టినరోజు పురస్కరించుకుని పుత్తూరు ప్రభుత్వాసుపత్రిలోని పురిటిబిడ్డలకు గిఫ్ట్‌బాక్సులను అందజేశారు. తన జన్మదినం పురస్కరించుకుని ప్రభుత్వాసుపత్రిలో పేదలకు అవసరమైన గిఫ్ట్‌బాక్సులను డాక్టర్ ఉదయ్ చేతుల మీదుగా అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు

సిఐటియు జిల్లా అధ్యక్షులు జిబిఎస్ మణ్యం పుట్టినరోజు పురస్కరించుకుని...

ఆర్.వెంకటేష్, ఎ.విజయ్, సుధాకర్, కృష్ణమూర్తినాయుడు, గోవింద్‌స్వామి, ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.

జైల్లో మగ్గుతున్న దళిత బిడ్డల గతేంటి? : కత్తి రవి

శ్రీకాళహస్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మలను తగులబెట్టి నిరసన తెలిపే క్రమంలో పోలీసు కేసులకు గురైన జనసేన కాపు కార్యకర్తలకే ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కాపు కాస్తారా..? అంటూ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి ప్రశ్నించారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వరదయ్యపాలెం మండల కేంద్రంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఏడుగురు దళిత యువకులపై పోలీసులు నాన్ బెయిలబుల్ సెక్షన్ల (ఐపీసీ 143, 341, 153, 500, 188, 303) కింద కేసులు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం సత్యవేడు సబ్ జైలుకు తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిలో బీటెక్ చదువుతున్న యోగేష్ అనే దళిత విద్యార్థి ఉన్నాడనీ, రిమాండ్ లో ఉన్న కారణంగా ఆయన సెమిస్టర్ పరీక్షకు దూరం కావాల్సి వచ్చిందని వాపోయారు. ఇదిలా ఉంటే శ్రీకాళహస్తిలో జనసేన కార్యకర్త కొట్టేసాయి పై సిఐ అంజూ యాదవ్ చేయిచేసుకుంటే మాత్రం జనసేనాని పవన్ స్వయంగా వచ్చి తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేశారని వివరించారు. సాయి కాపు నేత కావడంతోనే పవన్ పట్టించుకున్నారనీ, వరదయ్యపాలెం ఘటనలోని వారంతా దళితులు కావడంతోనే విస్మరించారని మండిపడ్డారు. కుల, మతాలకతీతంగా జనసేన పార్టీ ఆవిర్భావం జరిగిందని గొప్పలు చెప్పుకుంటున్న ఆ పార్టీ నేతలు దళితులకిచ్చే గౌరవం ఇదేనా అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా పవన్ స్పందించి రిమాండ్ ఖైదీలుగా ఉన్న దళిత జనసేన కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని డిమాండ్ చేశారు.

సోనియాగాంధీనగర్‌లో సర్టిఫికెట్లు పంపిణీ

సూళ్లూరుపేట : సోనియాగాంధీ నగర్‌లో జగనన్న సురక్ష సర్టిఫికెట్లును వైస్ ఛైర్మన్ పద్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నాగిశెట్టి నరేంద్రకుమార్, వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు మిజురు రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి, శరత్‌చంద్రగౌడ్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు 'జగనన్న తోడు' జమ: కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

చిరు వ్యాపారుల ఆర్థిక స్వావలంబన కోసం, నడ్డి విరిచే వడ్డీలకు చెల్లుచీటీ చెబుతూ చిరు వ్యాపారులకు అండగా నిలబడాలన్న సదుద్దేశంతో మంగళవారం ఉదయం వరుసగా నాలుగో ఏడాది మొదటి విడతగా (ఏడో విడత) జగనన్న తోడు వడ్డీ రీయింబర్స్‌మెంట్‌ను జమ చేశారని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి చెప్పారు. తిరుపతి జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. వెంకట రమణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, పిడి డిఆర్డిఎ, మెప్మా అధికారులు, మహిళా లబ్ధిదారు లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో ఫుట్‌పాత్‌ల మీద, వీధుల్లో తోపుడు బండ్ల మీద వస్తువులు, కూరగాయలు, పండ్లు అమ్ముకుని జీవించేవారు, రోడ్ల పక్కన టిఫిన్ సెంటర్లు నిర్వహించేవారు, గంపలు, బుట్టలలో వస్తువులు అమ్మేవారు, సైకిల్, మోటారు సైకిల్, ఆటోలపై వెళ్లి వ్యాపారం చేసేవారితో పాటు, సంప్రదాయ చేతివృత్తుల కళాకారులు, ఇత్తడి పని చేసేవాళ్లు, బొబ్బిలి వీణ, లేస్ వర్క్స్, కలంకారీ, తోలుబొమ్మలు, కుమ్మరి తదితర వత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారందరికీ ఈ జగనన్న తోడు పథకం ఒక వరం అని తెలిపారు. జిల్లాలో 17099 మందికి రూ.10 వేల చొప్పున బ్యాంకుల ద్వారా సుమారు రూ.17.09 కోట్ల రుణాలు అందించడం జరుగుతోందని, గతంలో

వారు తీసుకున్న రుణాలకు జిల్లాలో 23,201 మంది చిరు వ్యాపారులకు సుమారు రూ. 47.86 లక్షలు వడ్డీ రీఇంబర్స్మెంట్ లబ్ది (వడ్డీ రుణ మాఫీ) జరిగిందని అన్నారు. సిఎం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలిసి ఆరో విడత కింద రుణాలు, ఏడో విడత వడ్డీ రీయింబర్స్మెంట్ నగదు కలిపి జిల్లాలో 40300 మందికి చెందిన సుమారు రూ. 17.57 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. డిఆర్డిఏ పథక సంచాలకులు జ్యోతి, మెప్మా పిడి రాధమ్మ పాల్గొన్నారు.

గ్రామగ్రామాన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు

టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్‌లో అన్ని రకాల క్యాన్సర్లకు అత్యుత్తమ చికిత్స అందిస్తున్నామని, ప్రపంచంలోనే తొలిసారిగా తిరుపతి జిల్లాలో సామూహిక క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నామని, గ్రామగ్రామాన స్క్రీనింగ్ టెస్ట్‌లు నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, జెఇఒ సదా భార్గవి, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఉద్ఘాటించారు. అత్యాధునిక వైద్య వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లకు శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో 13-22 తేదీల్లో క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈవో ఎవి ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. క్యాన్సర్ వల్ల దేశంలో ఏటా ఏడు లక్షల మంది చనిపోతున్నారని చెప్పారు. తొలిదశలోనే గుర్తిస్తే సరైన చికిత్స అందించి అధిగమించవచ్చని అన్నారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులతో పండిస్తున్న ఉత్పత్తుల వల్ల ఆ అవశేషాలు మానవ శరీరంలోకి వెళ్లి క్యాన్సర్ రావడానికి కారణం అవుతున్నాయన్నారు. ప్రాణాయామం, యోగాకు సంబంధించి శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయం ఆచార్యుల చేత మరో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. గో ఆధారిత వ్యవసాయం ద్వారా పండించిన ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్‌ను దూరం చేయవచ్చన్నారు. కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ప్రపంచానికి పెద్ద ముప్పు కాబోతుందని, జిల్లా జనాభాలో 10 శాతం మంది క్యాన్సర్ వ్యాధిబారిన పడుతున్నట్లు ప్రాథమిక అంచనా ఉందన్నారు. జేఈవో మాట్లాడుతూ జిల్లాలో గూడూరు, శ్రీకాళహస్తి, చంద్రగిరి ప్రాంతాల్లో క్యాన్సర్ వ్యాధిని గుర్తించడానికి శాశ్వత కేంద్రాలను ఏర్పాటు చేయడానికి టీటీడీ నిర్ణయించిందన్నారు. తిరుపతిని

క్యాన్సర్ రహిత జిల్లాగా తయారు చేయడానికి జిల్లా అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. అనంతరం ఈవో, కలెక్టర్, జేఈవో ఈ కార్యక్రమానికి సంబంధించిన మాడ్యూల్స్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చరణ్ బి సింగ్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, బాలాజీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ ప్రత్యేకాధికారి డాక్టర్ జయచంద్రా రెడ్డి, స్విమ్స్ రిజిస్ట్రార్ అపర్ణ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీహరి, జిల్లా కార్యక్రమ నిర్వాహక అధికారి డాక్టర్ శ్రీనివాసరావు, శ్రీ వేంకటేశ్వర వైద్యకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్ పాల్గొన్నారు.

టిటిడి కాంప్లెక్స్‌కు వెళ్లే దారేది స్వామీ....?

ఎస్వీ హైస్కూల్ గ్రౌండ్ ఎదుట ట్రాఫిక్ జామ్
40 షాపులున్నా 'టాయిలెట్'లేని వైనం

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతిలోని స్థానిక ఎస్వీ హై స్కూల్ గ్రౌండ్ ఎదురుగా ఉన్నటువంటి టిటిడి షాపింగ్ కాంప్లెక్స్ నందు దాదాపుగా 40 షాపులు ఉన్నాయి. ఇందులో వ్యాపారానికి సంబంధించి బట్టలు, జిరాక్స్, కాఫీ, సీడీ, మొబైల్, హోటళ్లు, జ్యూస్ షాపులు అనేకం ఉన్నాయి. అయితే ఇక్కడకు పనిమీద వచ్చే సుదూర ప్రాంతాలవారు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారి ఎదురుగా ఉన్నటువంటి షాపింగ్ కాంప్లెక్స్‌లో స్త్రీలకు కానీ పురుషులకు కానీ ప్రత్యేకమైన టాయిలెట్ సౌకర్యం లేకపోవడం తీవ్ర ఇబ్బందికరంగా ఉంది. ఎంతోమంది ప్రజలు, విద్యార్థులు టీటీడీ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్నటువంటి బాలాజీ బస్టాండ్ ఎదురుగా ప్రతిరోజూ రాకపోకలు కారణంగా బస్టాండ్‌లో నిరీక్షిస్తూ ఉంటారు, నిత్యం వందలాదిమంది వచ్చే ఆ కాంప్లెక్స్ కి టాయిలెట్ లేకపోవడం, దుకాణంలో పనిచేసే స్త్రీలకు కూడా ప్రత్యేకమైన టాయిలెట్ సౌకర్యం లేకపోవడం గమనార్హం. ఎస్వీ హై స్కూల్ గ్రౌండ్ షాపింగ్ కాంప్లెక్స్ నందు పార్కింగ్ ప్లేస్ ఉన్న కాంప్లెక్స్ చుట్టుపక్కల ఉన్న షాపుల వారు బాలాజీ బస్టాండ్ నుంచి బయట ప్రాంతాలకు వెళ్లే వారి వాహనాలు కూడా ఇక్కడే పార్కింగ్ చేసి షాపులకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. అంతేకాకుండా రెండు హోటళ్లు నిర్వహిస్తున్న రాజస్థానీ వ్యక్తులు షాప్ బయట ప్రాంతంలో గోబీ రైస్ లు చేయడం ద్వారా ఆ షాపులకు వెళ్లే వ్యక్తులకు కళ్ళల్లో కారం పొడి పోయి అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా షాపింగ్ కాంప్లెక్స్‌లో హోటల్ నిర్వాహణ ఒక చివరి ప్రాంతంలో కేటాయించడం ద్వారా అసౌకర్యం లేకుండా అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని, ఇతర షాపింగ్ కాంప్లెక్స్ యజమానులు, ప్రజలు నిత్యం పని నిమిత్తం అక్కడికి వచ్చే ప్రజలు, విద్యార్థులు కోరుకుంటున్నారు. టిటిడి యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి ఈ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపుల యజమానులకు, అక్కడ పనిచేసే మహిళ ఉద్యోగినీలకు, సుదూర ప్రాంతం నుంచి పని నిమిత్తం అక్కడికి వచ్చే విద్యార్థినీలు, వినియోగదారులు సౌకర్యవంతంగా టాయిలెట్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా దారి సౌకర్యం కల్పించాల్సి ఉంది.


అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్

ఉన్నత విద్యలో మహిళా నాయకత్వం అవశ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : ఉన్నత విద్యలో మహిళా నాయకత్వం–సమాజ నిర్మాణం అవశ్యమనీ పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ పిలుపునిచ్చారు. హర్యానాలోని గుర్గావ్ లో నిర్వహిస్తున్న మొదటి జాతీయ ఉమెన్ వైస్ ఛాన్సర్ కాన్ఫరెన్స్ ఐఐఎల్ఎమ్ సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య భారతి సదస్సులో జరిగినటువంటి విషయాలను వెల్లడించారు. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైనటువంటి పుదుచ్చేరి మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ మహిళా ఉపకులపతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "యువశక్తి వీసీ చేతుల్లోనే ఉందని, యువత అనే వనరులను ఏ విధంగా వినియోగిస్తామనేది వారి సమర్థత అని తెలిపారు. ఉపకులపతుల నాయకత్వం యూనివర్సిటీ, సమాజమునకు దిశా నిర్దేశం చేయగలవని, ఉపకులపతులు తల్లి, తండ్రి పాత్రలను పోషిస్తున్నారని,నాయకత్వంతో ప్రతి ఒక్క విద్యార్థిని ఇన్స్పైర్ చేసి శ్రమదానం చేసి ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. ఉజ్వల భారతదేశాన్ని నిర్మించవచ్చని, వారిని ప్రోత్సహించి వారికి సాధికారతను చేకూర్చి బాధ్యతలను నేర్పించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీ.డి. శర్మ ప్రెసిడెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, పంకజ్ మిట్టల్ జనరల్ సెక్రటరీ ఆఫ్ ఏఐయు, మొత్తం భారతదేశం నుండి 60 మంది మహిళా ఉపకులపతులు ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోరియా మినిస్టర్ కౌన్సిలర్ యుఎస్ ఎంబసీ, మౌనిక కెనడి మినిస్టర్ కౌన్సిలర్ ఆస్ట్రేలియా ఎంబసీ, ఇతర అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు కంపెనీల ఆసక్తి



ప్రజాశక్తి-రేణిగుంట: తిరుపతి జిల్లాలో పెట్టుబడులకు అనేక కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయని తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి అన్నారు. మంగళవారం రేణిగుంట విమానాశ్రయ సమీపంలోని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ కార్యాలయంలో సూట్స్ కేర్ నెట్‌వర్క్ కంపెనీ వారు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకి 120 మంది అభ్యర్థులు హాజరు కాగా మూడు దశలలో జరిగిన ఇంటర్వ్యూలో 16 మంది ఎంపికయ్యారు. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తిరుపతి ఎంపీ ఆఫర్ లెటర్స్ అందచేసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏజెన్సీ సంస్థ సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, జనరల్ మేనేజర్ చెవిరెడ్డి హేమచంద్ర రెడ్డి, సూట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వేలో పొరపాట్లకు తావివ్వొద్దు : జేసీ

ప్రజాశక్తి-వాకాడు: విఆర్ఓలు, సర్వేయర్లు ఒకరికొకరు సహకరించుకుంటూ గ్రామాల్లో జరిగే రీసర్వే విషయంలో పొరబాట్లు జరగకుండా కచ్చితత్వం పాటించాలని జేసీ డికె బాలాజీ సూచించారు. సమగ్ర రీసర్వేపై వాకాడు తహశీల్దార్ కార్యాలయంలో జేసీ సమీక్ష నిర్వహించారు. జగనన్న భూరక్షలో భాగమైన సమగ్ర రీసర్వే ఎంతవరకు పూర్తయ్యింది? అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహారావు, ఆర్ఐ సెల్వరాజు పాల్గొన్నారు.

శ్రీసిటీని సందర్శించిన బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, ఇక్కడ మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక ప్రగతి, సుస్థిర అభివృద్ధి, హరిత హిత చర్యలు, వ్యాపారానుకూల వాతావరణం గురించి వివరించారు. అలాగే శ్రీసిటీలో వివిధ రంగాల్లో పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక ప్రోత్సాహకాలు, ఇతర ప్రయోజనాల గురించి తెలియచేశారు.

పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: వర్షాకాలంలో రైతులకు సాగునీరు అందేందుకు కాలువలో పూడిక తీత పనులు చేపట్టామని, ఇందుకోసం తమ సొంతనిధులు వెచ్చిస్తున్నామని గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు తెలిపారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సంగం థియేటర్ సమీపంలో ఉన్న దూడల కాలువవద్ద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు బొమ్మిడి శ్రీనివాసులు, మీరారెడ్డి, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది డిసెంబరు నెలాఖరుకు ఫ్లైఓవర్ వంతెన నిర్మాణ పనులు పూర్తవుతాయని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు పేర్కొన్నారు. మంగళవారం గూడూరులో అసంపూర్తిగా ఉన్న ఫ్లైవోవర్ వంతెనను ఆయన ఆర్ అండ్ బి ఎస్ఈ గంగాధరంతో కలిసి పరిశీలించారు.

స్విమ్స్‌లో పలు విభాగాల పరిశీలన

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్విమ్స్ ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆ ఆసుపత్రి డైరెక్టర్, టిటిడి జేఈఓ సదా భార్గవి మంగళవారం పరిశీలించారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, ఎమ్మార్డీ విభాగం, మెడికల్, సర్జికల్, రేడియేషన్ ఆంకాలజీ విభాగాలను అభివద్ధి పరిచే విధంగా తగు సూచనలు, సలహాలు, ఆదేశాలు ఇచ్చారు. స్విమ్స్‌కు వచ్చే రోగులకు సత్వరమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, సమావేశాలు నిర్వహించి తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు వెంకటరామిరెడ్డి, రామ్, కోటిరెడ్డి, జయచంద్ర రెడ్డి, నరేంద్ర, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ని జన్మలెత్తినా తెలుగు వాడిగా పుట్టాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఎన్ని జన్మలెత్తినా తెలుగు వాడిగా పుట్టాలనేలా గర్వపడేలా చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న భానుప్రకాష్ లాస్ ఏంజిల్స్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలలో చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులివర్తి నానితో కలిసి మంగళవారం పాల్గొన్నారు. ఎన్ఆర్ఐ తెలుగుదేశం అభిమానులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : ఆప్షన్ 3 కేటగిరీ కింద కాంట్రాక్టర్లచే జిల్లాలో నిర్మితమవుతున్న ఇళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తిరుపతి జిల్లా హౌసింగ్ ప్రత్యేక అధికారి రామచంద్ర రెడ్డి తో కలిసి జిల్లాలోని గృహ నిర్మాణ ఈఈ లు, డిఈ లు, ఏఈ ల పని తీరు సమీక్షిస్తూ ఆప్షన్ 3 కేటగిరీ కింద కాంట్రాక్టర్లచే జిల్లాలో నిర్మితమవుతున్న ఇళ్లను వేగవంతం చేయాలని, స్టేజి వారీగా మార్పు పురోగతి ఉండాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో అంది పుచ్చుకోవాలని, ఈ సంవత్సరం 2023డిసెంబర్ చివరి నాటికి జిల్లా గహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని అధికారులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గహ నిర్మాణ శాఖ అధికారి వెంకటేశ్వర రావు, తిరుపతి నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చంద్ర మౌళేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

కార్యకర్తల్లో పవన్ మనోధైర్యం నింపారు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సామాన్య కార్యకర్తకు ఏమి జరిగినా పార్టీ అధ్యక్షుడుగా వెంట ఉండి అండగా నిలబడతానే మనోధైర్యాన్ని కల్పించడానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తిరుపతికి రావడం జరిగిందని పీఏసీ సభ్యులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, జనసేన పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. వైసిపి పాలనలో దౌర్జన్యాలు హత్యలు, కబ్జాలు కొనసాగుతున్న తరుణంలో శ్రీకాళహస్తి ఒకటో పట్టణ సీఐ అంజు యాదవ్ జనసేన కార్యకర్త కొట్టి సాయిపై దాడికి తెగబడటంతో పవన్ కళ్యాణ్ ఎంతో ఓర్పుగా రాజ్యాంగబద్ధంగా ఇటువంటి సంఘటనలను ఎదుర్కోవాలని ఉద్దేశంతో తిరుపతికి వచ్చి జిల్లా ఎస్పీకి ఆమె ప్రవర్తనపై ఫిర్యాదు చేశారన్నారు. రానున్న రోజుల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు వారాహి యాత్ర ద్వారా పవన్ కళ్యాణ్ అధికార పార్టీ ఆగడాలపై ప్రజలకు వివరించే కార్యక్రమం చేస్తారన్నారు.

కెనడినగర్ సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్లో కెనడినగర్‌లో నిర్మించిన రోడ్లను తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయరెడ్డి, ముద్ర నారాయణలతో కలిసి ప్రారంభించారు. కెనడినగర్, ఓల్డ్ తిరుచానూరు రోడ్డు ప్రాంతాల్లో సిసి రోడ్డు, కాల్వలు, బిటి రోడ్లను రూ.97 లక్షలతో నిర్మించామన్నారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఇ సంజీవ్‌కుమార్, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్ అమరనాథ్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి వెంకటమునిరెడ్డి పాల్గొన్నారు.

46వ వార్డు డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తాం: ప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని 46వ డివిజన్ అభివద్ధికి స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి సహకారంతో వేగంగా అభివద్ధి కార్యక్రమాలను చేపట్టామని సీనియర్ వైసీపీ నాయకులు పెంచలయ్య సోదరుడు ప్రసాద్ తెలిపారు. మంగళవారం వార్డు పరిధిలోని జీవకోనలో గల గురుకుల పాఠశాలలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగం గా సర్టిఫికెట్లు అందివ్వడానికి వచ్చిన ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని, భూమన అభినయ రెడ్డిని కలిసి సత్కరించారు. స్థానికంగా సిసి రోడ్ల నిర్మాణం, వీధి విద్యుత్ దీపాలు ఇలా అనేక అభివద్ధి కార్యక్రమాలలో తనను భాగస్వామ్యులను చేయడం సంతోషకరంగా ఉందని ప్రసాద్ అన్నారు.

తిరుపతిలో కేక్ వాలా సీజ్

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో అధికార పార్టీ నాయకుల ఆగడాలు రోజు రోజుకీ పెరిగిపోతున్నాయి. ఎందరో బాధితులు ఒక్కొక్కరుగా మీడియా ముందుకు వస్తున్నారు. కాగా మంగళవారం ఉదయం తన హెూటల్‌ను మున్సిపల్ అధికారులు సీజ్ చేయటంతో ఆ బేకరి యజమాని సాయి మీడియా ఎదుట తన ఆవేదన వ్యక్తం చేశారు. మాట్లాడుతూ న్యాయ బద్ధంగా నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న మా బేకరీపై అధికారుల హుకుం,రాజకీయ నాయకుల బెదిరింపులతో విసిగి పోయామని,కాగా నేడు తమ బేకరీని పూర్తిగా సీజ్ చేయటంతో తమ భవిష్యత్ ఏంటని ప్రశ్నిస్తున్నాడు.

వాటర్ ప్లాంటు ప్రజలకు స్వాధీనం

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలోని బోనుపల్లెలో ఇతరుల ఆధీనంలో ఉన్న వాటర్ ప్లాంటును మంగళవారం తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులకు స్వాధీనం చేశారు. తెలుగుదేశం హయాంలో బోనుపల్లెలో దాతల సాయంతో వాటర్ ప్లాంటు ఏర్పాటు చేశారు. నీటి కోసం యేటి పొరంబోకులో దాతల సాయంతో గ్రామస్థులు బోరు వేసుకున్నారు. ఈ సర్వీసును పంచాయతీ కార్యదర్శి పేరున తీశారు. ఈ వాటర్ ప్లాంటుకు ఎన్టీఆర్ సుజల స్రవంతి అని నామకరణం చేశారు. అయితే సర్పంచ్ పదవీ కాలం ముగిసినా అతడు ఈ వాటర్ ప్లాంటును నామినేటెడ్ సర్పంచ్ స్వాధీనం చేయకుండా తన స్వాధీనంలోనే ఉంచుకున్నారు. దీంతో ప్రజలు తాగునీటికి అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయమై ఫిర్యాదులు అందడంతో తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి తమ సిబ్బందిలో బోనుపల్లెకు వెళ్లి ఇరువర్గాలతో చర్చించి వాటర్ ప్లాంటును పంచాయతీకి స్వాధీనం చేశారు. దీంతో ప్రజలు ఆయనకు కతజ్ఞతలు తెలియచేశారు.

పక్కాగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : ఎన్నికల కమిషన్ జారీ చేసిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ –2024 ఉత్తర్వులను అనుసరించి నవీకరణ పగడ్బందీగా చేపట్టడానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసామని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేస్ కుమార్ మీనాకు తిరుపతి జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి వివరించారు. మంగళవారం సాయంత్రం అమరావతి నుండి ప్రధాన ఎన్నికల అధికారి అన్నిజిల్లాల జిల్లా ఎన్నికలఅధికారులతో, నియోజకవర్గ ఇ ఆర్ ఓ లతో వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించగా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ , ఇ ఆర్ ఓ లు , ఎ ఇ ఆర్ ఓ లు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ ఎస్ ఆర్ 2024 మేరకు ప్రతి గడపకు వెళ్ళి జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు బిఎల్వోలు ఓటర్ల జాబితా పరిశీలించనున్నారని తెలిపారు.

నెల్సన్ మండేలా దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: స్థానిక బైరాగి పట్టెడలోని మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్లో నెల్సన్ మండేలా అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమం వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఏ మురుగన్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి వే ఫౌండేషన్ అధ్యక్షులు అంకయ్య ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సి శ్రీరాములు , విశ్రాంత సాంస్క్రిట్ ప్రొఫెసర్ సింగంశెట్టి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-తొట్టంబేడు: మండలంలోని శివనాథంపాళెం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో గల ఆక్రమణలను మంగళవారం తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో తొలగించారు. శివనాథంపాళెం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు: 149–1లో 1.70 ఎకరాలు, సర్వే నెంబరు: 149–2లో 5ఎకరాలు నోషనల్ భూమి ఉంది. ఈ భూమిని ఇటీవల కొందరు ఆక్రమించి ప్లాట్లు వేశారు. ఈ విషయం తెలుసుకున్న తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి తమ సిబ్బందితో వెళ్లి ఆక్రమణలు తొలగించారు. ఈ భూమిలోకి ఎవరైనా ప్రవేశిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట వీఆర్వో గోపిరెడ్డి, సచివాలయ సర్వేయరు, సిబ్బంది ఉన్నారు.

మొదటి ఘాట్‌లో ప్రమాదం

ప్రజాశక్తి- తిరుమల: తిరుమల ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. 17వ మలుపు వద్ద అదుపు తప్పి కారు రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. వీరిని తిరుపతి రుయా ఆస్పత్రికి తలించారు. శ్రీవారి దర్శనం కోసం వచ్చి ఘాట్ రోడ్డులో ప్రమాదానికి గురయ్యారు. వీరంతా శ్రీకాకుళానికి చెందిన శ్రావణి(23), మనోజ్(34), సాద్విక్(12), కుమారి(38) వారిగా గుర్తించారు. ఈ ఘటనతో ఘాట్ రోడ్డులో భారీగా వాహనాలు ఆగిపోయాయి. అప్రమత్తమైన పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యానికి బానిసై మహిళ మృతి

ప్రజాశక్తి-ఓజిలి: మద్యానికి బానిసగా మారిన ఓ మహిళ మద్యం కోసం పాకులాడి నిండు ప్రాణాన్ని మంగళవారం తీసుకుంది. ఈ సంఘటనతో గిరిజన కుటుంబాలు ఉలిక్కిపడాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు.. మండల పరిధిలోని రాజుపాలెం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి భూదేవి (36), భర్త ఆంకోజి గిరిజన తెగకు చెందిన భూదేవి మద్యానికి బానిసై మంగళవారం తల్లితో పాటు భర్తని మద్యం సేవించడం కోసం నగదును అడగగా దీనికి డబ్బులు ఇస్తే మద్యం సేవిస్తాదని భావంతో దీన్ని అంగీకరించకపోవడంతో భూదేవికి నగదును ఇవ్వకపోవడం పట్ల మనస్థాపానికి చెందిన తిరుమలశెట్టి భూదేవి ఊరికి చివరన ఉన్న చెరువు వద్ద వెళ్లి యాప చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఇది గ్రహించిన స్థానిక పశువుల కాపర్లు భూదేవి తల్లిదండ్రులకు సమాచారం అందజేయడంతో భూదేవి కోసం అన్వేషిస్తుండగా వృక్షానికి ఉరేసుకొని ఉండటం గ్రహించి స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. దీంతో ఎస్ఐ దారం ఆదిలక్ష్మి ఫిర్యాదు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. నాయుడుపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించి శవ పంచనామా నిర్వహించి దర్యాప్తు చేపడుతున్నారు.

అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగల అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలు ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు క్రైమ్ డిఎస్పి రవికుమార్ తెలిపారు. స్థానిక క్రైమ్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు తిరుపతి క్రైమ్ అదనపు ఎస్పీ విమల కుమారి పర్యవేక్షణలో అంతర్రాష్ట్ర మోటార్ సైకిల్ దొంగలపై నిఘా ఉంచామన్నారు. 2022 నుండి 2023 సంవత్సరం వరకు తిరుపతి పరిసర ప్రాంతాలైన అలిపిరి లింక్ బస్టాండ్, తిరుపతి నగరం, రేణిగుంట రోడ్డు, శ్రీనివాసపురం పరిసరాలలో పార్క్ చేసిన మోటార్ సైకిల్‌లను దొంగలించడమే కాకుండా మహిళలను బెదిరించి వారి మెడలోని బంగారు చైన్లు లాక్కుని దొంగతనాలు చేయు పాత నేరస్తులను గుర్తించామని తెలిపారు. వారిని మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇందులో పుత్తూరుకు చెందిన దీన దయాల్ వినోద్, సత్యవేడుకు చెందిన వెంకటేష్, సతీష్ కుమార్, సుధాకర్ దేవా, తిరుపతికి చెందిన శ్రావణ్ ఉన్నారని తెలిపారు. అలిపిరి–చెర్లోపల్లి బైపాస్ రోడ్డు లోని అరవింద కంటి ఆసుపత్రి దాటిన తర్వాత రోడ్డుపై అనుమానాస్పదంగా ఉన్న 5 గురు మోటార్ సైకిల్ దొంగలను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి సుమారు రూ.15 లక్షల విలువ గల 14 మోటార్ సైకిళ్ళు, 13 గ్రాముల బంగారు చైన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు వెల్లడించారు. నిందితుల అరెస్టు, సొత్తు స్వాధీనానికి సహకరించిన పోలీసులను ఆయన అభినందించారు. తిరుపతి క్రైమ్ సీఐలు శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, ఎస్సైలు, క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకుడికి పితృవియోగం

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట ఏఎంసీ మాజీ ఛైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు శిరసంబెట్టి విజయభాస్కర్ రెడ్డి తండ్రి సిద్ధారెడ్డి సోమవారం రాత్రి స్వర్గస్తులయ్యారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఆయన పార్థివ దేహానికి టిడిపి నాయకులే గాక జిల్లాలోని పలువురు ప్రముఖులు, అన్ని పార్టీ నాయకులు, అధికారులు నివాళులర్పించి విజయభాస్కర్ రెడ్డిని పరామర్శించారు.

సాగుభూమికి పట్టాలు ఇవ్వండి

ప్రజాశక్తి-బుచ్చి నాయుడుకండ్రిగ: సాగుభూమికి పట్టాలివ్వాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని విఎస్ పురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తుండగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు సీపీఐ నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీకు తప్పకుండా న్యాయం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున్, రమేష్, శ్రీనివాసులు, కష్ణయ్య, దాసు, సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: శ్రీ వేంకటేశ్వర సహకార చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరు కార్మికులు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సంయుక్త కలెక్టర్ డికె బాలాజీని కార్మికులు కలసి వినతిపత్రం అందించారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాధముని రెడ్డి, మాధవ నాయుడు, రాజశేఖర్, యుగంధర్, సుబ్బయ్య, షణ్ముగం, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభ పరిశీలన

ప్రజాశక్తి-వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంకటగిరి పట్టణానికి రానున్న సందర్భంగా తిరుపతి జిల్లా సంయుక్త కలెక్టర్ బాలాజీ మంగళవారం బహిరంగ సభ స్థలాన్ని, హెలీ ప్యాడ్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 వ తేదీన నాలుగో విడత నేతన్న నేస్తం ముఖ్యమంత్రి లబ్దిదారుల ఖాతాలో జమ చేయడానికి వస్తున్నారు. దానికి సంబంధించి ఏర్పాట్లన్నీ పగడ్బందీగా జరిగేటట్లు క్షేత్రస్థాయి నుండి పర్యవేక్షించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్, డిఎస్పి, ఎమ్మార్వో పద్మావతి, ఎంపీడీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, జిల్లా అధికారులు ఉన్నారు.

'ఇంటింటా ప్రచారం' విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితరెడ్డి ఈ నెల 20వ తేదీ నుంచి రేణిగుంట మండలంలో చేపట్టనున్న ఇంటింటా ప్రచారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మాజీ మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణి బొజ్జల బందమ్మ విజ్ఞప్తి చేశారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆమె తెలుగుమహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కష్ణవేణి, సుమతి, మల్లీశ్వరమ్మ, అనిత, సుప్రజ పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థుల సంక్షేమానికి సహకరించాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లిఖిత పూర్వక ఆదేశాల మేరకు ఈనెల 28 లోగా మండలంలోని అన్ని పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు వ్యక్తిగత సమాచారం ప్రశస్త యాప్‌లో నమోదు చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లమాల ప్రత్యేక ఉపాధ్యాయుడు గోపికృష్ణ మంగళవారం కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి, ఉపాధ్యాయులు రవిచంద్ర, షేక్ బాబు, వాణిశ్రీ, వాసంతి పాల్గొన్నారు.

ఉమెన్ చాందీ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

ప్రజాశక్తి-గూడూరు టౌన్: సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐదున్నర దశాబ్దాల పాటు ప్రజాప్రతినిధిగా ఉన్న ఉమెన్ చాందీ హఠాన్మరణం దేశానికి, కేరళ రాష్ట్రానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వెంకటగిరి సర్వేపల్లి నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు పంటా శ్రీనివాసులరెడ్డి, పూల చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమెన్ చాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో దర్శి నాగభూషణం, శ్రీహరి, చంద్రయ్య, పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజలకు మేలు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో అందించడం, పెన్షన్లు మొదటి తేదీనే ఇవ్వడం జరుగుతోందని తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. మేయర్, కమిషనర్ మాట్లాడుతూ సచివాలయాల్లో అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఏడో డివిజన్‌లో రూ.37.50 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్లు కేతం జానకి, పుల్లూరు అమర, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్ పాల్గొన్నారు.

సీఐ అంజూపై న్యాయ పోరాటం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: జనసేన కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అధినేత పవన్ కల్యాణ్ అండగా ఉంటారనీ, కొట్టే సాయి ఘటనలో అది నిరూపితమైందని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వినుత కోటా అన్నారు. జనసేన కార్యకర్త కొట్టేసాయిపై విచక్షణ కోల్పోయి చేయి చేసుకోవడమే కాకుండా రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాల రాసిన శ్రీకాళహస్తి వన్ టౌన్ సీఐ అంజూ యాదవ్ పై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ న్యాయ పోరాటం చేస్తామని ఆమె స్పష్టం చేశారు. వినుత కోటా మంగళవారం స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మీడియాతో మాట్లాడారు. జనసేన నాయకులు చంద్రబాబు కోటా, దండి రాఘవయ్య, మహేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి మృతి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని చింతగుంట గ్రామ పంచాయతీ పసుపులేటివారిపల్లికి చెందిన ఉపాధ్యాయుడు రమేష్‌కు మంగళవారం గుండెపోటు రావడంతో తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆయన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడుగా పనిచేసి పలు సేవలందించారు. సమాచారం అందుకున్న పులివర్తి సుధారెడ్డి స్విమ్స్ ఆసుపత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉపాధ్యాయుడు మతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పార్థివ దేహాన్ని స్వగ్రామమైన పసుపులేటివారిపల్లికి తరలించారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO. 107 / 2021

షేక్ సుభాన్ సాహెబ్ ....వాది

Vs

ఐలా హరి ప్రసాద్ ....ప్రతివాది

టు, ఐలా హరి ప్రసాద్,
తండ్రి పన్నూరు శెట్టి,
బి.సి.హాస్టల్ దగ్గర, చింతవరం గ్రామం,
చిల్లకూరు మండలం, తిరుపతి జిల్లా.

నోటీసు

పై నెంబరు దావాలో వాది మీపై దావా దాఖలు చేసియున్నారు. పైదావాలో మీ యొక్క నోటీసు నిమిత్తం తేది. 11-08-2023న వాయిదా వేసియున్నారు. కావున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టునందు ఉదయం గం॥10.30 ని.లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలసింది లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు,
పి. గోపాల్ రెడ్డి, బి.కాం, బి.ఎల్.,
పి. నరేంద్ర, బి.ఎస్.సి, ఎల్.ఎల్.బి.,
వాది తరపున న్యాయవాదులు, గూడూరు.

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 336/2019
E.P.S.R. No. 4134/2018
O.S. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others
...Petitioners/ D.H.R's
AND
Raparthi Govindarajulu & Others
...Respondents/ J.Dr's

R-12: Kaki Someswara Rao, S/o. Chitabbai, age 53 years, Business, Door No. 13-8-227, Pedagantalamma Gudi daggara, Govindarajulu Gudi Veedhi, Tatayya gunta, Pedda Tirupathi, Chittor District, Andhra Pradesh.

పై నెంబరు EPSR లో పై నెంబరు E.A. లో పిటీషనర్లు/ D.H.R's కు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R12 కు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినన్నూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు EPSR మరియు పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైనుదహరించిన R12 హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 24-7-2023న వేసినారు. కావున పైన ఉదహరించిన R12 J.Dr's పై కోర్టులో పై EPSR, EA లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా తేది అయిన **ది. 24-7-2023న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకొనవలెను. లేనియెడల మీ పరోక్షము నందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 24-7-2023

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం అడ్వకేట్ టు పిటీషనర్లు/ D.H.R's
18-7-2023 పిఠాపురం, కాకినాడ జిల్లా

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 35/2019
E.P.S.R. No. 4134/2018
O.S. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others
...Petitioners/ D.H.R's
AND
Raparthi Govindarajulu & Others
...Respondents/ J.Dr's

R-12: Kaki Someswara Rao, S/o. Chitabbai, age 53 years, Business, Door No. 13-8-227, Pedagantalamma Gudi daggara, Govindarajulu Gudi Veedhi, Tatayya gunta, Pedda Tirupathi, Chittor District, Andhra Pradesh.

పై నెంబరు EPSR లో పై నెంబరు E.A. లో పిటీషనర్లు/ D.H.R's కు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R12 కు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినన్నూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు EPSR మరియు పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైనుదహరించిన R12 హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 24-7-2023న వేసినారు. కావున పైన ఉదహరించిన R12 J.Dr's పై కోర్టులో పై EPSR, EA లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా తేది అయిన **ది. 24-7-2023న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకొనవలెను. లేనియెడల మీ పరోక్షము నందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 24-7-2023

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం అడ్వకేట్ టు పిటీషనర్లు/ D.H.R's
18-7-2023 పిఠాపురం, కాకినాడ జిల్లా

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 335/2019
E.P.S.R. No. 4134/2018
O.S. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others
...Petitioners/ D.H.R's
AND
Raparthi Govindarajulu & Others
...Respondents/ J.Dr's

R-12: Kaki Someswara Rao, S/o. Chitabbai, age 53 years, Business, Door No. 13-8-227, Pedagantalamma Gudi daggara, Govindarajulu Gudi Veedhi, Tatayya gunta, Pedda Tirupathi, Chittor District, Andhra Pradesh.

పై నెంబరు EPSR లో పై నెంబరు E.A. లో పిటీషనర్లు/ D.H.R's కు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R12 కు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినన్నూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు EPSR మరియు పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైనుదహరించిన R12 హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 24-7-2023న వేసినారు. కావున పైన ఉదహరించిన R12 J.Dr's పై కోర్టులో పై EPSR, EA లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా తేది అయిన **ది. 24-7-2023న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకొనవలెను. లేనియెడల మీ పరోక్షము నందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 24-7-2023

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం అడ్వకేట్ టు పిటీషనర్లు/ D.H.R's
18-7-2023 పిఠాపురం, కాకినాడ జిల్లా

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. No. 36/2019
E.P.S.R. No. 4134/2018
O.S. 45/2009

Between:
Kondeti Nagaratnam & Others
...Petitioners/ D.H.R's
AND
Raparthi Govindarajulu & Others
...Respondents/ J.Dr's

R-12: Kaki Someswara Rao, S/o. Chitabbai, age 53 years, Business, Door No. 13-8-227, Pedagantalamma Gudi daggara, Govindarajulu Gudi Veedhi, Tatayya gunta, Pedda Tirupathi, Chittor District, Andhra Pradesh.

పై నెంబరు EPSR లో పై నెంబరు E.A. లో పిటీషనర్లు/ D.H.R's కు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైన ఉదహరించిన R12 కు ఎన్ని పర్యాయములు మీకు నోటీసులు పంపినన్నూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనడం లేదు. కావున పై నెంబరు EPSR మరియు పై నెంబరు E.A. లో శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం పైనుదహరించిన R12 హాజరు నిమిత్తం పై కోర్టులో మీకు వాయిదా ది. 24-7-2023న వేసినారు. కావున పైన ఉదహరించిన R12 J.Dr's పై కోర్టులో పై EPSR, EA లో హాజరై **ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వాయిదా తేది అయిన **ది. 24-7-2023న** హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల చెప్పుకొనవలెను. లేనియెడల మీ పరోక్షము నందు పై శ్రీ కోర్టు వారు తదుపరి చర్య తీసుకొనబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా: 24-7-2023

ఎ.వి.రామారావు, అడ్వకేట్
పిఠాపురం అడ్వకేట్ టు పిటీషనర్లు/ D.H.R's
18-7-2023 పిఠాపురం, కాకినాడ జిల్లా